# లూకా సువార్తలో దేవుని ప్రధాన చర్యల ఫలితము

## (Results of the Major Moves of God in Luke)

**I. ప్రాముఖ్యమైన పాత్రలు.**

1. మెస్సీయాకు ముందుగా పంపబడిన వ్యక్తి, బాప్తిస్మమిచ్చు యోహాను 7:27
"ప్రభువు కొరకు ఆయత్తపడియున్న ప్రజలను సిద్ధపరచుటకై." 1:17

2. పరిశుద్ధాత్మ.
ఎ. మరియతో: "పరిశుద్ధాత్మ నీ మీదికి వచ్చును... గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును." 1:35
బి. పరిశుద్ధాత్మ తన పూర్తి సహకారాన్ని యేసుకు ఇచ్చెను:
గుర్తించుట, 3:22; నివసించుట, 4:1; బలముతో నింపబడుట, 4:14; సువార్త ప్రకటించుటకై అభిషేకించబడుట. 4:18
సి. ఇతరులకు కూడా అనుగ్రహింపబడెను, ఉదాహరణకు సుమెయోను. 2:25-27
డి. తండ్రి తన్ను అడుగు వారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అను గ్రహించునని యేసు తన శిష్యులతో చెప్పెను. 11:13. (ఇది ఎప్పుడు జరగగలదో తెలుసుకోవాలంటే యోహాను 7:37-39 మరియు అపొ. కార్య. 2:38: 5:32 ను చూడండి.)
ఇ. అపొస్తలులకు ప్రత్యేకమైన సహాయము. 12:12

3. యేసుక్రీస్తు.
ఎ. "దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు; ఈయన ప్రభువైన క్రీస్తు." 2:11
బి. "ఈయన నేర్పరచుకొనిన నా కుమారుడు; ఈయన మాట వినుడి." 9:35
సి. అధికారము: "సమస్తమును నా తండ్రి చేత నాకు అప్పగింపబడి యున్నది." 10:22
డి. మూలకు తలరాయి. 20:17
ఇ. రాజు. 19:38
ఎఫ్. యేసు తనను తాను క్రొత్త నిబంధనలో పాప పరిహారార్థబలిగా అప్ప గించుకున్నాడు. యేసు ప్రధాన యాజకుడైన తర్వాత దేవుడు ఈ నిబంధనను అనుగ్రహించాడు. 18:31-33; 22:20
జి. యేసుక్రీస్తు మహాత్మ్యము గల దేవునికుడిపార్శ్వమున ఇప్పుడు ఆసీనుడై యున్నాడు. 22:69

4. దేవదూతలు, దేవుని వర్తమానికులు.
ఎ. గబ్రియేలు. 1:19,26
బి. పరలోక సైన్య సమూహము గొఱ్ఱెల కాపరులకు కనబడెను. 2:9-15

5. అపవాదియైన సాతాను.
ఎ. "సాతాను మెరుపు వలె అకాశము నుండి పడుట చూచితినని" యేసు చెప్పెను. 10:18
బి. సాతాను రాజ్యము. 11:18
సి. శోధకుడు. 4:2; 22:31 (సాతాను బయట పనిచేయడ) transcen dent)
డి. యూదా ఇస్కరియోతులో సాతాను ప్రవేశించెను. 22:3 (సాతాను లోపల పని చేయడం immanent)

6. దయ్యములు అనేకులను వదిలిపోయెను. 4:41

7. ఇశ్రాయేలులో గల యూదులకు సువార్త ప్రకటించుమని దేవుడు యేసుకు ఆజ్ఞాపించాడు. 19:10,41,42.
ఎ. యేసు సామాన్య ప్రజలకు బోధించాడు. 4:31
బి. సద్దూకయ్యులు ధర్మశాస్త్రోపదేశకులు తమ విషయమైన దేవుని సంకల్పమును నిరాకరించిరి. 6:7; 7:30
సి. సద్దూకయ్యులు, ప్రధాన యాజకులు మరియు పెద్దలు. 20:27; 22:66.
డి. పన్నెండుమంది. 6:12-16; 9:1; 24:45

8 అన్యులు అహ్వానించబడుట (అపొ. కార్య. 10వ అధ్యాయంలో ఇది పూర్తిగా నిజమాయెను). 2:32; 13:29; 14:23; 20:16.

9 రోమీయులు. కైసరయ ఔగుస్తు, 2:1; తిబెరికైసరు, 3:1,2; పిలాతు, 23:1, 24.

**II. ఆత్మీయ ఎదుగుదల కొరకు దేవుని కృపలు.**

1. పాప క్షమాపణ.
ఎ. "పాపములు క్షమించుటకు భూమి మీద మనుష్యకుమారునికి అధికారము కలదు." 5:24

బి. "ఆమె యొక్క విస్తార పాపములు క్షమించబడెను." 7:47

సి. "సమస్త జనములలో ఆయన పేరట మారుమనస్సును పాప క్షమాపణయు ప్రకటింపబడును." 24:27

2. యేసుక్రీస్తు కుటుంబము (అపొస్తలుల కార్యములులో, సంఘము).

ఎ. దేవుని వాక్యము విని, దాని ప్రకారము జరిగించువారు. 8:21; 11:28

బి. "సర్వోన్నతుని కుమారులు." 6:35

సి. "మీకు రాజ్యము అనుగ్రహించుటకు మీ తండ్రికి ఇష్టమైయున్నది." 12:32

డి. "మీ పేరులు పరలోకమందు వ్రాయబడియున్నవని సంతోషించుడి." 10:20

ఇ. ఈ షరతును గమనించండి: "ఎవడైనను తన సిలువను మోసికొని నన్ను వెంబడింపని యెడల వాడు నా శిష్యుడు కానేరడు." 14:27

3. ఆరాధన.

ఎ. ప్రార్థన: దేవుని స్తుతించుచు ఆయన సహాయము మరియు సన్నిధి కొరకు వేడుకొనుట. 11:1-4,13; 18:1, 10-14

బి. ఇచ్చుట: 21:1-4

సి. ప్రభు రాత్రి భోజనము 22:19,20

4. తమకు తాముగా క్రమ శిక్షణ కలిగి ఇతరులకు పరిచర్య చేయు దేవుని గృహ నిర్వాహకులకు చేయబడిన వాగ్దానములు:

ఎ. నీతిమంతుల పునరుత్థానము. ప్రత్యుపకారము పొందే సమయము. 14:14

బి. తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దానిని దక్కించుకొనును. 17:33

సి. ఇహమందు మెరుగైన జీవితం, పరమందు నిత్య జీవము. 18:29,30

డి. నిత్యమైన నివాసములు. 16:9

**III. "క్రీస్తునందు" పైన చెప్పిన కృపలను అంగీకరించిన వారి విషయంలో దేవుని నిరీక్షణ.**

1. "ఇప్పుడే గొడ్డలి చెట్ల వేరున ఉంచబడియున్నది గనుక మంచి ఫలము ఫలించని ప్రతి చెట్టును నరకబడి అగ్నిలో వేయబడునని చెప్పెను." 3:9

2. దేవుని బిడ్డలు ఫలము ఫలించువారు. 8:15; 13:6-9

3. వారు ఇతర ప్రజలకు ఉప్పు మరియు వెలుగుగా ఉంటారు. 8:16-18; 11:33-36; 14:34

4. దేవుని ఆస్తిపై గృహ నిర్వాహకులు. 16:10-12

5. దేవుని రాజ్యమును ప్రకటించుడి. 8:39; 9:60

**IV. యుగాంత శాస్త్రము.** (భౌతిక మరణం మరియు ఆ తర్వాత జరగబోవు వాటిని గూర్చిన అధ్యయనం) లూకా 12:20; 21:27,28

1. మృతుల లోకము. 16:19-31

ఎ. అబ్రాహాము వైపున నెమ్మది. 22,25 వచనములు.

బి. అవతల వైపున నరకంలో (మృతుల లోకము) "పాతాళములో అతడు యాతన పడెను." 23వచనము.

సి. మహా అగాధముంచబడియున్నది. 26వచనం.

2. తీర్పు దృశ్యము. తీర్పులోని ప్రాముఖ్యతగల కోణాలను గమనించండి. 9:26; 10:14; 18:8; 21:36

రెండు గుంపులు:

ఎ. అందరికి ఒక మాట: "నరకములో పడద్రోయ శక్తి గలవానికి భయపడుడి." 12:5,47,48

అవినీతి మరియు ఘనత కొరకు తమ అధికారమును వినియోగించు మత నాయకులకు కఠిన దండన. 20:47

బి. యేసుక్రీస్తు కొరకు నమ్మకము కలిగి ఫలము ఫలించు వారని తీర్పు పొందిన వారికి: పరలోకములో మన స్వాస్థ్యముతో నిండిన నివాసము. 10:25-28

పైన చెప్పబడినవి, యేసుక్రీస్తు చేసిన కొన్ని ముఖ్యమైన బోధలు మరియు పనులు "ఘనత వహించిన థెయోఫిలా"కు లూకా వ్రాసిన విషయాలు. యేసుక్రీస్తు ఎల్లప్పుడు దేవుని చిత్తమును నెరవేర్చువాడైయుండగా, ఇది దేవుడు తన కుమారుడ్ని ఈ లోకంలోనికి పంపించడం ద్వారా ఆయన చేసిన ప్రాముఖ్యమైన చర్యను గూర్చిన వృత్తాంతమైయున్నది (లూకా 22:42). అపొస్తలుల కార్యములు లూకా వృత్తాంతానికి రెండో భాగంగా ఉన్నది. దేవుడు చేసిన మిగతా ప్రాముఖ్యమైన చర్యల్లో యేసుక్రీస్తును అధిపతినిగాను, రక్షకునిగాను లూకా మనకు వెల్లడి చేయబోతుండగా, పైన కనబడిన పాత్రలు, బోధలు మరియు వాగ్దానములను చెక్కుచెదరకుండ, చురుకుగా మన మనస్సులో పెట్టుకోవాలి. (అపొ. కార్య. 5:31)

## చర్చ కొరకైన ప్రశ్నలు

**I. ప్రాముఖ్యమైన పాత్రలు.**

క్రింద 1, 2..లో ఉన్న ఖాళీలను చక్కని వివరణ ఇచ్చే ఎ, బి.. పదాలతో జత చేయండి:

| | | | |
|---|---|---|---|
| 1. | ................. బాప్తిస్మమిచ్చు యోహాను | ఎ. | కైసరయ |
| 2. | ................. పరిశుద్ధాత్మ | బి. | మూలకు తలరాయి |
| 3. | ................. యేసుక్రీస్తు | సి. | శోధకుడు |
| 4. | ................. దేవదూతలు | డి. | యేసుచేత సువార్తీకరణ చేయబడెను |
| 5. | ................. సాతాను | ఇ. | యేసుకు సహకరించెను |
| 6. | ................. దయ్యములు | ఎఫ్. | ముందుగా పంపబడిన వ్యక్తి |
| 7. | ................. యూదులు | జి. | పరలోక సైన్య సమూహం |
| 8. | ................. అన్యులు | హెచ్. | అంతర్యంలో పనిచేయడం |
| 9. | ................. రోమీయులు | ఐ. | ఆహ్వానించబడిరి |

**II. దేవుని కృపలు మరియు ఆత్మీయ ఎదుగుదల.**

క్రింద చెప్పబడిన వాక్యాలకు ఎదురుగా ఉన్న సత్యం-అసత్యం అనే వాటిలో ఏవి సరైనవో జవాబు చెప్పండి.

1. సత్యం - అసత్యం- పాపాలను క్షమించటానికి దేవుడొక్కడికే అధికారం ఉంది.
2. సత్యం - అసత్యం- క్రైస్తవులు ఇతర ప్రజల కంటే ఘోరమైన జీవితాన్ని కలిగియున్నారు, కాని వారు మరింత శ్రేష్ఠమైన జీవితాన్ని పరలోకంలో కలిగియుంటారు.
3. సత్యం - అసత్యం- పాప క్షమాపణ కంటే ముందు మారుమనస్సు జరుగుతుంది.
4. సత్యం - అసత్యం- క్రీస్తు శిష్యులు దేవుని వాక్యాన్ని వినిదాని ప్రకారం జరిగించే వారుగా వివరించబడ్డారు.
5. సత్యం - అసత్యం- నేడు యేసు తన శిష్యులందరి కొరకు సిలువను మోస్తున్నాడు.
6. సత్యం - అసత్యం- అడిగే విభాగంలో కంటే ఎక్కువగా వేరే విభాగంలోకి ప్రార్థనలు చెందుతాయి.
7. సత్యం - అసత్యం- తీర్పు దినమున నమ్మకస్థులైన క్రైస్తవుల పేర్లు పరలోక మందు వ్రాయబడతాయి.
8. సత్యం - అసత్యం- తీర్పు దినాన దేవుడు తన రాజ్యాన్ని నమ్మకస్థులైన క్రైస్తవులకు ఇస్తాడు.

**III. “క్రీస్తునందు” కృపలను అంగీకరించిన వారి విషయంలో దేవుని నిరీక్షణ.**

“క్రీస్తునందు”న్న ఆశీర్వాదాలను ఆనందించే వారి నుండి దేవుడు ఆశించే వాటిని అవరించే ఒక చిన్న పారాగ్రాఫ్‌ను వ్రాయండి. ఈ భాగంలో ఉన్న మాటలన్నిటిని దయచేసి ఉపయోగించండి.

**IV. యుగాంత శాస్త్రము**

1 ఈ అంశం మన అభ్యాసాన్ని ఎక్కడికి తీసుకువెళుతుంది?

2. మృతుల లోకంలో ఉన్న రెండు స్థితులను వివరించండి.

3. డబ్బు కోసం ప్రకటించే మత నాయకులు తీర్పునొద్ద ఏమి ఆశిస్తారు?

4. మీ తీర్పునొద్ద మీరు ఏమి ఆశిస్తారు? మీరు మీ జవాబు వ్రాయక్కరలేదు.